RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440


తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి181 పేజీలు 04మంగళవారం16 డిసెంబర్2025




## శబరిమలలో పోటెత్తిన భక్తులు

మన సాక్షి గొంతుక డెస్క్ అయ్యప్ప స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. ప్రస్తుత మండల యాత్రా సీజన్‌లో స్వామివారిని దర్శించుకున్న యాత్రికుల సంఖ్య ఇప్పటికే 25 లక్షలు దాటింది.గతేడాది ఈ సమయానికి సుమారు 21 లక్షల మంది భక్తులు రాగా, ఈసారి ఆ సంఖ్య 25 లక్షలు దాటిందని ఆయన తెలిపారు. యాత్ర ప్రారంభమైన తొలి రోజుల్లో అధిక రద్దీ కనిపించినా, సకాలంలో తీసుకున్న చర్యలతో పరిస్థితిని అదుపులోకి తెచ్చామన్నారు. వర్చువల్ క్యూ పాసులలో కేటాయించిన తేదీల్లో కాకుండా వేరే రోజుల్లో భక్తులు రావడమే ప్రాథమికంగా రద్దీకి కారణమని ఆయన స్పష్టం చేశారు

## రైతులకు లక్ష రుణాలు





మన సాక్షి గొంతుక డెస్క్ ఆంధ్రప్రదేశ్లో కౌలు రైతులకు ప్రభుత్వం చేయూతనిస్తోంది. వారికి రూ.లక్ష వరకు రుణం మంజూరు చేయాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ రుణం పొందాలంటే, కౌలు రైతులకు తప్పనిసరిగా సంబంధిత అధికారులు జారీ చేసిన పత్రాలు ఉండాలి. అలాగే సంఘ పరిధిలో నివాసం ఉండి, సభ్యత్వం కలిగి ఉండాలి. సొంత ఇల్లు ఉన్నవారికి ఈ రుణంలో ప్రాధాన్యత ఇస్తారు. అసైన్డ్ భూములు సాగు చేస్తూ, కౌలు పత్రం ఉన్నవారు ఈ రుణానికి అనర్హులు. కౌలు పత్రంలో సాగు చేసే భూమి ఎకరాకు తక్కువ ఉండకూడదు. రుణం పొందిన రోజు నుంచి ఏడాది లోపు అసలు, వడ్డీ కలిపి చెల్లించాలి. ఈ విధంగా సాగుకు ప్రోత్సాహం అందిస్తూ, కౌలు రైతులకు రుణాలు ఇవ్వాలని అధికారులు యోచిస్తున్నారు.



## గ్రామీణ ఉపాధిపై కొత్త చట్టం

మన సాక్షి గొంతుక డెస్క్ దేశ వ్యాప్తంగా 2005లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు ఎన్డీఏ సర్కారు సన్నాహాలు చేసుకుంటోంది.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న కొత్త బిల్లు పేరు "వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)". దీన్ని సంక్షిప్తంగా వీ బీ జీ రామ్ జీ అని పిలుస్తున్నారు. గ్రామీణ ఉపాధి, జీవనోపాధి లక్ష్యాలతో తీసుకొస్తున్న కొత్త పథకం

## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తా

మన సాక్షి గొంతుక డెస్క్ 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. సామాజిక మాధ్యమమైన ఎక్స్ వేదికగా ఆస్క్ కవిత ప్రోగ్రామ్ లో భాగంగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు ఆమె ఈ విధంగా బదులిచ్చారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత.. సామాజిక మాధ్యమమైన ఎక్స్ లో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఎక్స్ వేదికగా ఆస్క్ కవిత అనే ప్రోగ్రామ్ లో నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు ఆమె సమాధానాలు ఇచ్చారు. ఈ క్రమంలో 2029 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తారా..? అని ఓ యూజర్ ప్రశ్నించగా.. అందుకు కవిత యెస్ అని రిప్లై ఇచ్చారు. దాంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె పోటీ చేయనున్నట్లు స్పష్టం అయింది



## ఎవరు బెదిరించినా భయపడకండి

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎంత పెద్దో, గ్రామానికి సర్పంచ్ కూడా అంతే పెద్ద అని కేటీఆర్ అన్నారు. సర్పంచులు ఎవరి కింద పనిచేసేవారు కాదని, వారికి పూర్తి స్వేచ్ఛ ఉంటుందని స్పష్టం చేశారు. ఒకవేళ ఎమ్మెల్యేలు బెదిరించినా లేదా భయపెట్టినా ఏమాత్రం భయపడాల్సిన అవసరం లేదని వారికి ధైర్యం చెప్పారు. ఎందుకంటే, ఎమ్మెల్యేల చేతిలో సర్పంచుల అధికారాలు ఏమీ ఉండవని వివరించారు. అందుకే, మొదటగా సర్పంచులు తమ గ్రామ పంచాయతీకి ఉన్న హక్కులు, అధికారాలను పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు.ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం తాను ఎప్పుడూ చూడలేదని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేశారు.



## ఒక్క రూపాయికే కడుపు నిండా భోజనం

మన సాక్షి గొంతుక డెస్క్ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఆ పరిసర ప్రాంతాలలో ఆటో డ్రైవర్లు, హమాలీలు, రోజువారీ కూలీలు, నిరాశ్రయులు, వృద్ధులు.. ఇలా ఎందరికో 'కరుణ కిచెన్' నిత్యం కడుపునిండా భోజనం పెడుతూ అందరి మన్ననలు పొందుతోంది.. ఆకలి లేని సమాజమే కరుణ కిచెన్ లక్ష్యం.. అని ఈ మహత్తర సేవను అందిస్తున్న కరుణ కిచెన్ వ్యవస్థాపకులు రాకేష్ పేర్కొన్నారు. సేవకు ప్రచారం అవసరం లేదని.. తమ లక్ష్యం కేవలం ఒక్కటే - భారతదేశంలో ఎవరూ ఆకలితో ఉండకూడదు.. అంటూ పేర్కొన్నారు.

# సింగరేణి 56వ రక్షణ పక్షోత్సవాలలో



**గోదావరిఖని మైన్స్ ఏరియా. మన సాక్షి గొంతుక**గోదావరిఖని సోమవారం.భాగంగా ఈ అండ్ ఎం అడిషనల్ జి.ఎం జి.కృష్ణమూర్తి నేతృత్వంలోని రక్షణ కమిటీ బృందం సోమ వారం ఆర్జీ-3 ఏరియా ఓసిఎం-1 సిహెచ్పీ ని సందర్శించింది. ఈ సందర్భంగా గనిపై ఏర్పాటు చేసిన సమావేశానికి ఓసిఎం-1 ప్రాజెక్ట్ అధికారి ప్రవీణ్ వి ఫాటింగ్, ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఓసిఎం-1 సిహెచ్పి అత్యుత్తమ ప్రమణాలను పాటిస్తూ, గణనీయమైన స్థాయిలో డిస్పాచ్ చేస్తూ రికార్డ్స్ సృష్టించిందన్నారు. రక్షణ కమిటీ బృంద కన్వీనర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఓసిఎం-1 సిహెచ్పి గత కొన్ని సంవత్సరాలుగా అన్ని విభాగాలలో ఉత్తమ నైపుణ్యం కనపరుస్తోందని, ఇదే సంస్కృతిని కొనసాగిస్తూ రక్షణతో పని చేయాలని సూచించారు. అనంతరం గని కార్మికులు రాధాకృష్ణ, రమేష్, రాజు, జగదీశ్, చంద్రపాల్ బృందం ప్రదర్శించిన లఘు నాటిక 'మన రక్షణ- మన బాధ్యత' ఆహూతులను ఆకట్టుకోగా, మహిళా కార్మికురాళ్ళు సిపిఆర్ చేయవలసిన విధానాన్ని ప్రదర్శించారు. కాగా ఈ సిహెచ్పి లో విధులు నిర్వహిస్తూ త్వరలో ఉద్యోగ విరమణ చేయనున్న సింగరేణి కళాకారుడు కొంఢ్ర రాధాకృష్ణను కళాకారులు, అధికారుల పక్షాన ఘనంగా సన్మానించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఓసిఎం-1 సిహెచ్పి ఉన్నతాధికారి కాశీ విశ్వేశ్వర్ రావుతో పాటు అధికారులు ఉదయ్ భాస్కర్, గని మేనేజర్ పాపయ్య, రక్షణాధికారి అజయ్ కుమార్, శ్రీనివాస్ తోపాటు అధికారులు, కార్మిక సంఘాల నాయకులు మురళీ కృష్ణ, డి.తిరుపతిరావు, జి.తిరుపతి, గంధం శ్రీనివాస్, కిషన్ నాయక్, సాయి స్వరూప్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు

# పెద్దపల్లిమంచిర్యాల అభివృద్ధికి రూ.4,000 కోట్ల ప్రాజెక్టులు

**న్యూఢిల్లీ:గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక.**పెద్దపల్లిమంచిర్యాల జిల్లాలకు సంబంధించిన రూ.4,000 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతిపై ఎంపీ పార్లమెంట్‌లో కేంద్ర రైల్వే, ఐటీ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ గారిని ప్రశ్నించారు. ప్రాజెక్టుల స్థితిగతులపై పూర్తి వివరాలతో సమాధానం ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు.అదే సమయంలో, తెలంగాణకు తీసుకురావాల్సిన సెమీకండక్టర్ ఫెసిలిటీ రాజకీయ కారణాలతో ఆంధ్రప్రదేశ్‌కు తరలించడంపై ఎంపీ తీవ్ర అభ్యంతరం తెలిపారు. ఈ ప్రాజెక్టు తెలంగాణకు వచ్చి ఉంటే వేలాది యువతకు ఉద్యోగ



అవకాశాలు కలిగేవని పేర్కొన్నారు. స్పష్టమైన ప్రపోజల్ ఇవ్వాలని కేంద్రం సూచించగా, దానిపై అన్ని అవకాశాలు పరిశీలిస్తామని మంత్రి తెలిపారు.ఈ నేపథ్యంలో మంత్రి అశ్విని వైష్ణవ్ గారిని ఎంపీ వ్యక్తిగతంగా కలిసి, పెద్దపల్లిమంచిర్యాల ప్రాంతంలో ఉన్న నీటి వనరులు, భూమి లభ్యత, నైపుణ్యం కలిగిన యువత ప్రతిభను వివరించారు. రామగుండం ఫర్టిలైజర్ కార్పొరేషన్, సింగరేణి సంస్థల విజయాన్ని ఉదాహరణగా చూపుతూ, ఈ ప్రాంతం పరిశ్రమలకు అత్యంత అనుకూలమని తెలిపారు. సెమీకండక్టర్ ఫెసిలిటీ ఏర్పాటు అయితే రాష్ట్ర అభివృద్ధికి, యువత భవిష్యత్తుకు గణనీయమైన ప్రయోజనం ఉంటుందని ఎంపీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సర్పంచి అభ్యర్థి మేడారం వీరు పాల్





**పెద్దపల్లి జిల్లా. గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక**2690 ఓట్ల అత్యధిక మెజార్టీతో ప్రభంజనం సృష్టించిన -మేడారం సర్పంచ్ అభ్యర్థి మేడారం వీర్ పాల్ పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మేడారం గ్రామంలో మేడారం సర్పంచ్ అభ్యర్థిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అత్యధిక మెజార్టీ రికార్డు సృష్టించి మేడారం గ్రామం సర్పంచి అభ్యర్థి మేడారం గెలుపొందడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి మేడారం వీరు పాలు మాట్లాడుతూ ఇది నా గెలుపు కాదని, ఇది నా గ్రామ ప్రజల గెలిపినని నాపై నమ్మకంతో నన్ను ఆదరించి అభిమానించి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సర్పంచ్ అభ్యర్థి గా నాడు నేడు నాడు ఎ సర్పంచ్ అభ్యర్థి సాధించని మెజార్టీ నాకిచ్చి అత్యధిక మెజార్టీ2690వేల మెజారిటీ తో నాన్ను గెలిపించినందుకు మీకు రుణపడి ఉంటానని తెలుపుతూ, సర్పంచ్ గా గెలువకముందు మీ దళిత వాడలోని సమస్యలను నెరవేరుస్తాననిమీ దళిత వాడలోని సమస్యలను తెలుసుకుని మీ సమస్యను పరిష్కారం చేస్తాను మాట ఇవ్వడం జరిగింది. అనంతరం నా కుటుంబం కాదు ముఖ్యం నన్ను గెలిపించినటువంటి నా ప్రజలే నా కుటుంబం అంటూ సర్పంచ్ అభ్యర్థిగా గెలుపొందడంతో కాలినడకతో దళిత వాడలో ప్రవేశించి ప్రతి గడగడప తిరుగుతూ ప్రజల ఆశీర్వాదాలు పొందడం జరిగింది. దీనికి గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి శాలువలు, భోగ్యాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే గెలిచిన మరుసటి రోజు మంత్రి అరుణ్ లక్ష్మణ్ కుమార్ రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్ క్యాంప్ ఆఫీసులో కలిసి వారి ఆశీర్వాదం తీసుకొని మా గ్రామ అభివృద్ధి కోసం మీరు తప్పకుండా నిధులు కేటాయించి మా గ్రామాన్ని పెద్దపల్లి జిల్లాలోనే కాకుండా తెలంగాణలోనే మేడారం సమ్మక్క సారలమ్మ గ్రామం అంటే ప్రతినోట వినపడే విధంగా చేయాలని వారిని మేడారం గ్రామ సర్పంచి అభ్యర్థి మేడారం వీర్ పాల్ ( బ్రాహ్మి ) వారిని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవునికి మహిమ కరంగా జరిగిన దుబ్బ వారి పరిశుద్ధ వివాహ మహోత్సవ కార్యక్రమం



**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి** నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం హాలియా: నల్గొండ లోని హైదరాబాద్ రోడ్డు నందు బండారు గార్డెన్స్ లో నల్లగొండ వాస్తవ్యులు దుబ్బా ఎబినేజరు - డైసీ సునాలిని వారి కుమారుడు దుబ్బ డానియల్ - మమతల పరిశుద్ధ వివాహ మహోత్సవ కార్యక్రమం నల్గొండ బాప్టిస్ట్ చర్చ్ రెవరెండ్:ప్రదీప్ సామ్యూల్ చేత దేవునికి మహిమ కరంగా జరిగింది.ఈ కార్యక్రమంలో నల్గొండ జియోను ప్రేయర్ హాల్ బిషప్:ఈ ఎస్ యోహాను మరియు హాలియా సాయి ప్రతాప్ నగర్ లోని బేతని ప్రార్థన మందిరం వారు రెవరెండ్ : దుబ్బా డేవిడ్ రాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నక్కల లింగారెడ్డి(ఇవాంజెలిస్ట్) మన సాక్షి గొంతుక రిపోర్టర్ వారితోపాటు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ



**గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక**ఫెర్టిలైజర్ సిటీ.గౌతమి నగర్ హనుమాన్ టెంపుల్ లో బండి చంద్రమౌళి నిర్వహించారు...ృభక్తులకు హుషారు రప్పించిన అందె సదానందం,అమ్మ రాజు, నాగండ్ల రవి కుమార్ భజన బృందం... బండి చంద్రమౌళి వాసవ్య విద్యాలయం రమేష్ నగర్ వారి నిర్వహణ లో స్థానిక గౌతమి నగర్, ఆర్. ఎఫ్. సి. ఎల్. శ్రీ హనుమాన్ దేవా ఆలయం లో ఆదివారం సాయంత్రం నుండి రాత్రి వరకు శ్రీ అయ్యప్ప మహా పడి పూజ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ మహా పడి పూజ వేద పండితులు మురళీధర్ శర్మ అయ్యా గారు, గురు స్వామి ఆడెపు లక్ష్మి నారాయణ వేద మంత్రాలతో, శరణలతో భక్తులకు భక్తి పెరిగేలా పూజలు నిర్వహించారు. భక్తులకు కనువింపు కలిగేలా ప్రత్యేకమైన అందమైన పుష్పలతో స్వామి వారిని అలంకరణ, అభిషేకలు చేసారు.కన్నె స్వాములు, భక్తులు భక్తి తో పరవశించి పోయేలా అందె సదానందం, అమ్మ రాజు, నాగండ్ల రవికుమార్ భజన బృందం ఆదరగొట్టే స్వామి వారి పాటలు పడి, నృత్యం చేయించారు.మహా పడి పూజకు విచ్చేసిన వారితో అయ్యప్పకు అభిషేకలు చేయించి తీర్ధ ప్రసాదాలు అందించారు.

## 10 ఓట్ల తేడాతో గెలిచిన గోపులారం సర్పంచ్

# తంగడిపల్లి రవీందర్ రెడ్డి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):** శంకర్‌పల్లి మండల పరిధిలోని గోపులారం సర్పంచ్ గా కాంగ్రెస్ బలపర్చిన అభ్యర్థి తంగడిపల్లి రవీందర్ రెడ్డి ఎన్నికయ్యారు. ప్రత్యర్థి మీద 10 ఓట్ల తేడాతో ఆయన గెలుపొందారు. నూతన సర్పంచ్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థుల ప్రేమ, అభిమానాల వల్ల తాను గెలిచానని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ లు



పొడవు శ్రీనివాస్, మీర్జాగూడ రవీందర్ గౌడ్ నూతన సర్పంచ్ కు అభినందనలు తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలను అన్ని పరిష్కరిస్తానని చెప్పారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శేరి అనంత్ రెడ్డి, జన్వాడ మాజీ ఎంపీటీసీ మల్లేష్ గౌడ్ ఉన్నారు.

# గురువణ్ణపేట గ్రామ పాఠశాలలో

## ఫర్నిచర్ ను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు





**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని గురువన్నపేట ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజున సెలవు దినం కావడంతో పాఠశాల ఆవరణలోకి వెళ్లి త్రాగునీటి పైపులను, మరుగుదొడ్ల డోర్లు, ఇతరత్రా సామాగ్రిని ధ్వంసం చేశారు. సోమవారం రోజున సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి పాఠశాలను పూర్తిగా పరిశీలించడం జరిగింది. ఇలా పాఠశాలను ఎవరు ధ్వంసం చేశారని అక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులను, పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని పిలిపించి ఆరా తీయడం జరిగింది. విరిగిపోయినవన్నీ తక్షమే తీసివేసి కొత్త వాటిని అమర్చాలని కలెక్టర్ ఆదేశించారు. ఎవరైతే పాడు చేసారో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె ఆదేశించారు. మీకు పాఠశాలలో ఎలాంటి ఆధారాలు దొరికిన తక్షణమే కొమురవెల్లి పోలీసులకు సమాచారం అందించాలని ఆమె అన్నారు. పాఠశాల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే పాఠశాల ఆవరణలో ఎలాంటి వస్తువులను ఉంచకుండా రూమ్ లో పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ ఉప సర్పంచ్‌గా వల్లూరి కిష్టయ్య



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట, జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని సాల్వాపూర్ గ్రామంలో నిర్వహించిన ఉప సర్పంచ్ ఎన్నికల్లో వల్లూరి కిష్టయ్య హ్యాట్రిక్ విజయం సాధించారు. వరుసగా మూడోసారి ఉప సర్పంచ్‌గా ఎన్నికై ఆయన గ్రామ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించారు.గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన శైలిలో ముందుకెళ్లిన వల్లూరి కిష్టయ్యకు గ్రామ ప్రజలు మరోసారి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఆయనను మద్దతిచ్చిన గ్రామ పెద్దలు, నాయకులు, అభిమానులు శు భాకాంక్షలు తెలిపారు.హ్యాట్రిక్ విజయంతో సాల్వాపూర్ గ్రామంలో ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## ఎల్వెర్తి సర్పంచ్ గా 721 ఓట్ల మెజార్టీతో గెలిచిన

### మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సతీమణి మారేపల్లి భాగ్యలక్ష్మి పాపారావు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మండల పరిధిలోని ఎల్వెర్తి గ్రామ సర్పంచ్ గా బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి 721 ఓట్ల మెజార్టీతో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు సతీమణి మారేపల్లి భాగ్యలక్ష్మి భారీ మెజార్టీతో కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులపై గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మాపై నమ్మకంతో నన్ను సర్పంచ్ గా గెలిపించిన గ్రామస్తులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఉన్న పెండింగ్ సమస్యలను విడతల వారీగా పరిష్కరిస్తానని గ్రామస్తుల సమక్షంలో పేర్కొన్నారు.

## 587 ఓట్ల మెజార్టీతో గెలిచిన

### టంగటూరు గ్రామ సర్పంచ్ బద్ధం హరిత కృష్ణారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):మండలంలోని టంగటూరు గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ బలపరిచిన బద్దం హరిత కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థిపై 587 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ బద్దం హరిత కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో సమస్యలను అన్నింటిని విడతలవారీగా పరిష్కరిస్తానని గ్రామస్థుల సమక్షంలో హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. నూతన సర్పంచుకు కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలిపారు.ఖ

### 352 ఓట్ల మెజార్టీతో గెలిచిన లక్ష్మారెడ్డిగూడ సర్పంచ్

## నారెగూడెం దివ్యగోవర్ధన్ యాదవ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండలం పరిధిలోని లక్ష్మారెడ్డిగూడ సర్పంచ్ నారెగూడెం దివ్యగోవర్ధన్ యాదవ్ 352 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ దివ్య మాట్లాడుతూ తనను గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు గ్రామస్థులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని గ్రామస్తుల సమక్షంలో తెలియజేశారు.ఖ

## 103 ఓట్ల మెజార్టీతో

### గెలిచిన మాసానిగూడ సర్పంచ్ బద్రి అర్చన ప్రభు గౌడ్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మండల పరిధిలోని మాసానిగూడ సర్పంచ్ 103 ఓట్ల మెజార్టీతో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బద్రి అర్చన ప్రభు గౌడ్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఓడించి గెలిచారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ అర్చన మాట్లాడుతూ గ్రామ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తాననిస్పష్టం చేశారు. నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. గెలిచిన అభ్యర్థిని గ్రామస్తులు అభినందించి, సంబరాలు చేసుకున్నారు.

## ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ని కలిసిన సర్పంచ్ ఎరుకల అంజయ్య.



గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుకరామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని సోమవారం ఉదయం నూతనంగా గెలుపొందిన ఎల్కలపల్లి సర్పంచ్ ఎరుకల అంజయ్య కలిశారు. ఎమ్మెల్యే అంజికి శుభాకాంక్షలు చెప్పి శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేశారు. భవిష్యత్ లో ప్రజల నుండి మెప్పు పొందెల గ్రామానికి సేవలు అందించాలని, ఎప్పటికప్పుడు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై వారికి అవగాహన కల్పించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని అంజికి సలహాలు ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎల్కలపల్లి మాజీ సర్పంచ్ చిట్టబోయిన రాజకుమార్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు నెలకంటి రాము కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

## మహారాజ్ పేట ఒకటవ వార్డు అభ్యర్థిగాగెలిచిన మహమ్మద్ ఇర్ఫాన్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):మహారాజ్ పేట ఒకటవ వార్డు అభ్యర్థిగా మహమ్మద్ ఇర్ఫాన్ 15 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన వార్డు సభ్యుడు మహమ్మద్ ఇర్ఫాన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో వార్డు ప్రజలు ప్రేమతో ఓట్లు వేసి నన్ను గెలిపించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో ఉన్న పెండింగ్ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని వార్డు ప్రజల సమక్షంలో హామీ ఇచ్చారు.



### గోదావరిఖని ప్రాంతానికి చెందిన మీడియా


## సోదరులు, సిటీకేబుల్ శ్రీనుకుమార్తె.



గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుకగోదావరిఖని సోమవారం రోజు హఠాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందడం అత్యంత విషాదకరం.గోదావరిఖని పట్టణం పారిశ్రాం ప్రాంతం.విషయం తెలుసుకున్న వెంటనే రామగుండం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి కుటుంబానికి తీరనిదని, దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## గోరటి వెంకటేశం గెలుపు కోసం ఎల్లమ్మ దేవాలయంలో

### నిద్రఅమ్మవారికిఅభిషేకం ప్రత్యేకపూజలుడాక్టర్ రాజునాయక్అభ్యర్థి గోరటివెంకటేశం





మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:ఉన్నత, విద్య, ఉద్యోగాలు సంపాదించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని బిఆర్ఎస్ పార్టీ నందివనపర్తి సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశం తెలిపారు. యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో ఆదివారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ రాజు నాయక్, ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశం ను గ్రామ ప్రజలు ఆదరించి, ఆశీర్వదించి, కత్తెర గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఆదివారం రాత్రి గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్న ఎల్లమ్మ అమ్మవారి దేవాలయంలో గోరేటి వెంకటేశం సర్పంచ్ గా గెలవాలని ఎల్లమ్మ తల్లిని వేడుకుంటూ రాత్రి జాగరణ(నిద్ర) చేశారు. సోమవారం రేణుక ఎల్లమ్మ తల్లికి డాక్టర్ రాజు నాయక్ రజిత ప్రత్యేక పూజలు అభిషేకం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజు నాయక్, సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశం మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి, యువకులను అభివృద్ధి బాటలో నడిపించే మార్గాలను సూచిస్తామని, గ్రామంలో యువతి యువకులకు ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాల కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తామని అన్నారు. యువకులకు చిన్న ఉద్యోగాలే కాకుండా, గ్రూప్ -1, గ్రూప్ 2, సివిల్స్ కోచింగ్ సెంటర్లను ఏర్పాటుచేసి, ఆఫీసర్లను తగిన ఏర్పాట్లు వసతులు సమకూర్చుతామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఉన్న మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకు వస్తానని, అందుకు కావలసిన శిక్షణ నిర్వహణ ఏర్పాట్లు చేస్తామని అన్నారు. కుట్టు మిషన్, చేతి పనులు, మగ్గం వర్క్, వస్త్రాలు, బ్యూటీ పార్లర్, మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన అన్ని రంగాలలో నైపుణ్యాన్ని ప్రదర్శించే శిక్షణ ఇప్పిస్తామని అన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేక విద్యా శిక్షణ కోసం గ్రామంలోని ప్రతి కమ్యూనిటీ హాల్లో కంప్యూటర్ ఏర్పాటు చేసి నిపుణులచే శిక్షణ ఇప్పిస్తామని అన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి చూపిస్తానని, సర్పంచ్ అభ్యర్థిగా ఆదరించి, ఆశీర్వదించాలని, గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడతామని సర్పంచ్ అభ్యర్థి గోరటి వెంకటేశం అన్నారు. ఈ కార్యక్రమంలో నంది వనపర్తి మాజీ సర్పంచ్ డాక్టర్ రాజనాయక్, మూడేడ్ల గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గెలుపు బాధ్యతను మరింతగా పెంచింది



రామగుండం పట్టణం మన సాక్షి గొంతుక. గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతాంవిప్లవోద్యమ నిర్మాణానికై సమిష్టిగా పని చేద్దాం. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ముందు ఉందాం. సిపిఐ ఎంఎల్.మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నంది రామయ్య, ఎగ్లాస్పూర్ గ్రామ సర్పంచ్ కామ్రేడ్ జూపాక మమత. నిన్న జరిగిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎగ్లాస్పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా సిపిఐ ఎం ఎల్. మాస్ లైన్ ప్రజాపంథా అభ్యర్థి కామ్రేడ్ జూపాక మమత 132 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం పట్ల సిపిఐ ఎంఎల్. మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ గ్రామ ప్రజలకు విప్లవ అభినందనలు తెలుపుతున్నది.లిఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నంది రామయ్య ఎగ్లాస్పూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జూపాక మమత, ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నో ప్రలోభాలను తట్టుకొని నీతిగా నిజాయితీగా విప్లవ పార్టీ అభ్యర్థి జూపాక మమతను గెలిపించి గ్రామ ప్రజలు మరింత బాధ్యతను పెంచడం జరిగింది. గతంలో కూడా ఈ గ్రామంలో పార్టీ అభ్యర్థులను గెలిపించిన చరిత్ర కూడా ఏగ్లాస్పూర్ గ్రామానికి ఉన్నది. గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజలను విప్లవోద్యమం వైపు నడిపించేందుకు, విప్లవోద్యమ నిర్మాణాన్ని మరింతగా బలోపేతం చేసేందుకు ఈ గెలుపును ఉపయోగిస్తామని, అంతర్గాం మండలంలో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజలంతా ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఇంకా ఈ సమావేశంలో .సిపిఐ ఎం.ఎల్. మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు ఆదేపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య, పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భూషణవేణి కృష్ణ, డివిజన్ నాయకులు తీగుట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ గా సిరిపాటి విశాల్...

మన సాక్షి గొంతుక /తొర్రూర్ డిసెంబర్ 15.అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ గా బీజేపీ మండల ఉపాధ్యక్షులు సిరిపాటి విశాల్ ఎన్నికయ్యారు. సోమవారం అమ్మాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన ముద్దం సునితా వీరారెడ్డి ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో సిరిపాటి విశాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈసంద్భంగా బీజేపీ తొర్రూరు రూరల్ మండలం అద్యక్షుడు గట్టు రాంబాబు, బీజేపీ శ్రేణులు నూతనంగా గెలుపొందిన ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు గుండా సురేష్, పురాణపు బూబా మహేష్,గంధం యాకమ్మ,గంధం సైదులు, కిన్నెర శ్రీనివాస్, కిన్నెర శివాజీ, కిన్నెర రాజ్ కుమార్,సిరిపాటి వెంకటేష్, శ్రీరాములు తదితరులు.

# కొరివి దయ్యాలతోనే బిఆర్ఎస్ భ్రష్టు పట్టింది

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి




స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 15, (మనసాక్షి గొంతుక):కేసిఆర్ చుట్టూ ఉండే కొరివి దయ్యాలతోనే బిఆర్ఎస్ భ్రష్టు పట్టిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు, ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి మెజారిటీ సర్పంచ్ స్థానాలు గెలిపించారని అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో ప్రస్తుతం 143 గ్రామ పంచాయతీలలో ప్రజలు ఆశీర్వదించి అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతు తెలిపారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 94 మంది సర్పంచ్ లు ఎన్నికయ్యారని, ఇంకో ఆరుగురు ఇప్పటికే కాంగ్రెస్ రెబెల్స్ గా ఉన్నారని అన్నారు. బిజెపి 01, ఇండిపెండెన్స్ 03, బిఆర్ఎస్ 39 స్థానాల్లో గెలిపోందారని తెలిపారు. 94 గ్రామ పంచాయతీలు ఆరుగురు రెబల్స్ కూడా వచ్చే అవకాశం ఉందని మొత్తం 100 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన లేదా కాంగ్రెస్ పార్టీ రెబెల్స్ గెలవడం జరిగిందని వివరించారు. భారీ మెజారిటీ కట్టబెట్టిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ గెలుపుతో మా బాధ్యత మరింత పెరిగిందని పట్టుదలతో పనిచేస్తూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొన్ని కొరివి దయ్యాల వల్ల పార్టీ భ్రష్టపడుతున్నదని, కేసీఆర్ బయటకు రాలేకపోతున్నాడని మంత్రులపైన తీవ్రమైన పదజాలంతో సాక్షాలతో సహా కవిత విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఆ కొరివి దయ్యాలలో పెద్ద కొరివి దయ్యం పల్లా రాజేశ్వర్ రెడ్డి అని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబంలో చేరి ఆ కుటుంబాన్ని అంతా చిన్నాభిన్నం చేసాడని అందుకే కవిత దూరమై పోయిందన్నారు. కేటీఆర్, హరీష్ రావు మధ్య కూడా కొంత గ్యాప్ వచ్చిందని వీటన్నిటికీ కారణం పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. అలాంటి వాడు ఇక్కడికి వచ్చి సుద్ద పూసలాగా మాట్లాడుతున్నాడని విమర్శించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి పార్టీలో రాజయ్యను జీరో చేయాలని చూస్తున్నాడని అన్నారు. రాజయ్య ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఏం జరుగుతుందో తెలుసుకోవాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ సర్పంచ్ లకు డిసెంబర్ 18న నిడిగొండ సత్యసాయి కన్వెన్షన్ లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావణ్య శిరీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నూతన సర్పంచులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి మల్లన్న ఆలయంలో కొనసాగుతున్న పూజలు





మన సాక్షి గొంతుక, కొమురవెల్లి: సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు సోమవారం ఉదయం సుప్రభాతం, మంగళవాద్య సేవ, వేద స్వస్తి, మహాగణపతి పూజ, శ్రీ గౌరీ పూజ, స్వస్తివాచనం, రక్షా బంధనం, జగద్గురు పంచాచార్య పంచ కలశ స్థాపన, నాంధీ సమారాధన, ఆదిత్యాది నవగ్రహ పూజ, దిక్పాలక, సప్తమాతృక, ఏకాదశ రుద్ర, ప్రధాన రుద్ర కలశ స్థాపన ఉపచార పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామి వారికి పంచామృత, ఫల, రస పంచామృతాది ద్రవ్యాలతో ఏకాదశ వార రుద్రాభిషేకం లక్ష బిల్వార్చన నిర్వహించి సాయంత్రం ఆవాహిత మంటపదేవత ఆరాధనలు శ్రీ స్వామి వారికి పంచామృత, ఫల, రస పంచామృతాది సుగంధ విశేష ద్రవ్యాలతో ఏకాదశవార రుద్రాభిషేకం లక్ష బిల్వార్చన నిర్వహించి రాజోపచారములు మహా మంగళహారతి మహా మంత్రపుష్ప సమర్పణ చేయడం జరిగింది.

## గవర్నర్ గారు..... బీసీ బిల్లును ఎందుకు అడ్డుకుంటున్నారు

### బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు సూటి ప్రశ్న



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 15 హైదరాబాద్ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లును తమరికి పంపిస్తే ఎందుకు తొక్కి పెట్టారని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు గవర్నర్ ను సూటిగా ప్రశ్నించారు సోమవారం నాడు ఆయన హైదరాబాదులోని హిమాయత్ నగర్ లో గల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం రాజ బహదూర్ గౌర్ హాల్లో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో... ఒక రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఆమోదించిన బిల్లును ఎందుకు కేంద్రంలో ఉన్న ప్రభుత్వం అడ్డుకుంటున్నదని సాక్షాత్తు రాష్ట్రపతి కూడా ఈ బిల్లు పట్ల ఎందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారని ఎన్డీఏ ప్రభుత్వానికి నమ్మకమైన వ్యక్తిగా మీరు కూడా ఎందుకు బిల్లు ఆమోదం పట్ల తాత్సారం చేస్తున్నారో తెలంగాణలో ఉన్న బీసీలందరికీ జవాబు చెప్పాల్సిన బాధ్యత మీపై ఉన్నదని గుర్తించాలని బహిరంగగా పత్రిక విలేకరుల సమావేశం పెట్టి అసలు నిజం ఏమిటో బీసీ జాతికి తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు.జనాభా దాబాషా ప్రకారం ఏ కులానికి చెందిన జనాభా ఎంత ఉన్నారో అదే దామాషా పద్ధతుల్లో రిజర్వేషన్ కల్పిస్తే కేంద్రంలో ఉన్న ప్రభుత్వానికి రాష్ట్రపతికి మరియు మీకు వచ్చిన నష్టం ఏమిటో వివరించాలని తరతరాలుగా వివక్షతకు గురవుతున్న బీసీలకు మీరు ఏ విధంగా న్యాయం చేస్తారో తెలియజేయాల్సిన బాధ్యతమీపై ఉందని మీరు గుర్తించాలని ఇంకా ఎంతకాలం ఇలా బీసీ లను అణగ తొక్కుతారని ఆయన సూటిగా ప్రశ్నించారు కొందరిని కొంతకాలం మోసం చేయొచ్చు గాని అందరిని ఎల్లకాలం మోసం చేయలేవని అనే విషయాన్ని మీ స్థాయివారు కూడా గుర్తించరా అని.... మీ ఆత్మకు ఏమని అనిస్తుందోనని ప్రకటించాలనిబీసీల అగ్రహానికి గురైతే బీజేపీ గతి ఏమవుతుందో కూడా మరో పక్క ఆలోచించాలని ఇవాళ తెలంగాణలో జరిగిన స్థానిక ఎన్నికల్లో బిజెపి అడ్రస్ ఎక్కడుందో బీజేపీ వారు గుర్తించాలని 2028లో అధికారంలోకి వస్తామన్న ఆ పార్టీ కి పట్టుమని 400 గ్రామపంచాయతీ కూడా దక్కలేదు అనే విషయాన్ని గుర్తించాలని బీసీల చైతన్యానికి ఇదొక మచ్చు తునకగా గుర్తించాలని అని ఆయన హితవు పలికారు.ఆయన వెంట మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దీటి నరసయ్య, చేనేత సహకార సంఘం నాయకులు జల్ది రాములు తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ గెలుపు బాధ్యతను మరింతగా పెంచింది

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట:జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బోన కొల్లూరు గ్రామంలో జరిగిన ఎన్నికల్లో చిక్కుడు కల్పన కృష్ణ భారీ మెజార్టీతో గెలుపొందారు. గ్రామ ప్రజల సంపూర్ణ మద్దతుతో ఆమె విజయఘంట మోగించారు.ఈ సందర్భంగా చిక్కుడు కల్పన కృష్ణ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. తమ గ్రామం మండల కేంద్రానికి చివరి గ్రామం అవడం వల్ల గతంలో అభివృద్ధి కుంటూ పడిందని, మౌలిక వసతుల మెరుగుదల, పారిశు ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ విజయం వెనుక గ్రామ ప్రజల విశ్వాసం, మద్దతే కారణమని పేర్కొంటూ, తనకు సహకరించిన నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గెలుపు సందర్భంగా గ్రామంలో సంబరాల వాతావరణం నెలకొంది.

## చిన్న వయసులో పల్లె వైష్ణవి శ్యామ్ ఉపసర్పంచ్ గా ఎన్నిక....

### హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 15 దుగ్గొండి మండలం తోగరామయ్య పల్లె లో పల్లె వైష్ణవి శ్యామ్ అతి చిన్న వయసులో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేసి ఉప సర్పంచ్ గా గెలుపు పొంది జిల్లా లో అధికార పార్టీ నీ సైతం అయోమయానికి గురి చేసింది. వైష్ణవి శ్యామ్ గెలుపు తో గ్రామం లో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వైష్ణవి శ్యామ్ మీడియా తో మాట్లాడుతూ నా గెలుపు కు సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరు నా ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి నిమిషం కృషి చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 241 ఓట్ల మెజార్టీతో ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ గా గెలిచిన బండ లక్ష్మీ నరసింహ



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బండ లక్ష్మీ నరసింహ 241 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ లక్ష్మి మాట్లాడుతూ నా గెలుపుకు కృషి చేసిన మాజీ వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకటరెడ్డి, రాష్ట్ర పిసిసి కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి, ఓటర్లకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను తన సమస్యగా తీసుకొని పరిష్కరిస్తానని గ్రామస్తుల సమక్షంలో తెలియజేశారు. గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే ప్రధాన ధ్యేయమని సర్పంచ్ చెప్పారు.

## ప్రజా సేవకుడు పగడాలకే పట్టం కట్టిన ప్రజలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి మామిడి ఏడుకొండలు తిరుమలగిరి సాగర్ మండలం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి రెండో విడత ఎలక్షన్ లో భాగంగా నల్లగొండ జిల్లా తిరుమలగిరి సాగర్ మండలంలోని ఎన్నికల్లో జరిగినటువంటి స్థానిక ఎలక్షన్లో తిరుమలగిరి ప్రజలు ఆశీర్వదించి దీవించి బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి అయినటువంటి పగడాల పున్నమ్మ సైదులు కె స్థానిక ప్రజలు సర్పంచ్ గా గెలిపించారు వివరాల్లోకెళ్తే తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగినటువంటి స్థానికంగా ఎలక్షన్లలో ముగ్గురు స్థానిక ఎలక్షన్లో బరిలో దిగారు హెూరా హెూరీగా జరిగినటువంటి ఈ స్థానిక ఎలక్షన్లలో ప్రజా సేవకుడు మరియు బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ తాను ఉన్న ఊరికి ఏదో రకంగా రుణం తీర్చుకోవాలని తాపత్రయంతో తపనతో నా నీ అనే భేదం లేకుండా ప్రతివారి చిరునవ్వుతో పలకరిస్తూ ప్రతి వారి కష్టాన్ని తన కష్టంగా భావిస్తూ ఈ సాగర్ నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమంలో పాల్గొనటువంటి ప్రజా సేవకుడుని తిరుమలగిరి ప్రజలు ఆశీర్వదించి సర్పంచి పదవిని అంటగట్టారు మిగతా అభ్యర్థుల మీద 545 భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగింది గెలిచిన తర్వాత పగడాల పున్నమ్మ సైదులు మాట్లాడుతూ నా తిరుమలగిరి ప్రజలు మద్యానికి డబ్బుకు అమ్ముడుపోక నీతి న్యాయ వైపు నిలబడి నన్ను గెలిపించిన ప్రతి వారికి పాదాభివందనం తెలియజేసుకుంటున్నాను అని మీకైతే ఏదైతే నేను హామీలు ఇచ్చాను అది 20వ తారీకు తర్వాత దాన్ని ప్రారంభిస్తాను అని నా ప్రయాణము ఎక్కడైతే మొదలు పెట్టానో అంటే మన యొక్క ఎస్సీ కాలనీ నుంచి మొదలుపెట్టిన ఈ ప్రయాణము మొదటిగా ఇక్కడే పెండింగ్ లో ఉన్న కమిటీ హాలు అదేవిధంగా కొత్త కాలనీలో ఉన్నటువంటి నీటి సమస్య అదేవిధంగా తిరుమలగిరి సెంటర్లో ఉన్నటువంటి ఏ సమస్యనైనా నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను నిర్మూలపరుస్తానని అదేవిధంగా నాకు అండదండగా ఉన్నటువంటి నా శ్రీ రామ్ నగర్ లొ ప్రజలకు వారికి కూడా ఏ సమస్య ఉన్న పూర్తిస్థాయిలో నా సొంత ఖర్చులతో ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క సమస్యని నేను నిర్మూలపరుస్తానని మరోసారి నన్ను గెలిపించిన నా తిరుమలగిరి అక్కాచెల్లెళ్లకు ప్రతి ఒక్కరికి అన్నదమ్ములకు పాదాభివందనం చేసుకుంటున్నాను అని తెలియజేయడం జరిగింది